


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 28 జనవరి 2026 పేజీలు 8




## తాగునీటి సరఫరాపై
# నిరంతర పర్యవేక్షణ

- క్లోరినేషన్ క్లీనింగ్ బైలాజికల్ టెస్టులు సకాలంలో చేయండి
- రక్షిత తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- రక్షిత తాగునీటి పథకాల పనులను వేగవంతం చేయండి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ మేజర్ న్యూస్ :** రక్షిత తాగునీటి సరఫరా పై నిరంతర పర్యవేక్షణ చేయాలని క్లోరినేషన్ క్లీనింగ్ బైలాజికల్ టెస్టులు నిర్వహించి అనంతరం మాత్రమే తాగునీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీటి పథకాల నిర్వహణ సురక్షిత మంచినీటి సరఫరా గ్రామీణ నీటి సరఫరా 2

## కొండపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి



- అమరావతికి గేట్‌వేగా కొండపల్లి
- ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడి
- పర్యాటక, పురావస్తు, అటవీ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన
- కొండపల్లి ఖిల్లా, మూలపాడు నగరవనం, పవిత్ర సంగమం ప్రాంతాలు పరిశీలన 2లో

## వైసీపీ దుష్ప్రచారాన్ని
# తిప్పికొట్టండి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం, జనవరి 27, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత టిడిపి నాయకులు, కార్యకర్తలు పై ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ స్థాయి నాయకుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హాజరైన యార్లగడ్డ పార్టీని బలోపేతం చేసే అంశాలపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ పలువురు మంత్రులు ఇతర ముఖ్య నాయకులతో కలిసి చర్చించారు. అనంతరం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మీడియా రంగం పట్ల అనుసరించాల్సిన వైఖరి పై నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో యార్లగడ్డ మాట్లాడుతూ మిగతా 2లో...

## మాతృ మరణాల నివారణకు
# ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వైద్యాధికారులతో సమావేశమై ప్రసూతి మరణాలపై సమీక్షించారు. ఈ క్రమంలో ఆయన జిల్లాకు సంబంధించిన రెండు ప్రసూతి మరణాల కేసులను విచారించి, వారి మరణానికి గల కారణాలను వారికి చికిత్స చేసిన వైద్యులను, ఘటనా వివరాలను బాధితుల బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య, సమగ్ర శిశు అభివృద్ధి సేవల ఐసిడిఎస్ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ మాతృత్వ మరణాల నివారణకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా హైరిస్క్ ప్రెగ్నెంట్ కేసుల విషయంలో మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

### మాతృ మరణాల నివారణకు
## ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

వైద్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రాణనష్టం జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిష్కరించలేని సమస్య తలెత్తినప్పుడు వెంటనే వారికి తెలియజేయాలని, తద్వారా సమయం వృధా కాకుండా మెరుగైన వైద్యం కోసం తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుందన్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వారి పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నప్పటికీ సమయానికి అవసరమైన వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడుతున్నది లేనిది ఆరా తీయాలన్నారు. వారు తీసుకోవాల్సిన పోషకాహారం, ప్రత్యేక జీవనశైలి విధానంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీల విషయంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు. సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ యుగంధర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషు, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కారెడ్ల సుశీల, పలువురు వైద్యులు, ఐసిడిఎస్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

సోషల్ మీడియాలో ప్రభుత్వంపై బురద జల్లుతూ వస్తున్న వ్యాఖ్యలను తిప్పికొట్టాలన్నారు. మీడియా అనేది కేవలం వార్తలు చూపించే సాధనం కాదని అది ప్రజల ఆలోచనలను మలిచే శక్తివంతమైన వేదికగా పేర్కొన్నారు. మీడియా ముందు మాట్లాడేటప్పుడు లేదా ప్రెస్ మీట్లో పాల్గొనేటప్పుడు, పొడవైన ఉపన్యాసాలు తగ్గించాలని చిన్నగా, స్పష్టంగా చెప్పిన విషయాలనే ప్రజలు గుర్తుంచుకుంటారని యార్లగడ్డ తెలిపారు. అందుకే ప్రతి నాయకుడు 5 నుంచి 6 నిమిషాలకు మించకుండా, గరిష్ఠంగా మూడు ప్రధాన పాయింట్లతోనే మాట్లాడాలి. ప్రతి పాయింట్లో ఒక స్పష్టమైన వాక్యం, దానికి ఆధారమైన ఒక రుజువు, ప్రజల జీవితానికి సంబంధించిన ఒక ఉదాహరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ ఫార్ములా పాటిస్తే మన మాటలు ప్రజల మనసుల్లో నిలిచిపోతాయన్నారు. మన ప్రభుత్వం తీసుకునే పెద్ద నిర్ణయాలపై ప్రతిపక్షం తరచుగా అపోహలు సృష్టిస్తోందని, అమరావతికి 32 వేల ఎకరాలు ఎందుకని ప్రశ్నిస్తున్నారని దీనికి మన సమాధానం భావోద్వేగంతో కాకుండా పరిశోధన ఆధారంగా ఉండాలని సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టులైన చైనాలో బీఏండి మెగా ఫ్యాక్టరీ (దాదాపు 34 వేల ఎకరాలు), రిలయన్స్ జామ్‌నగర్ ఎనర్జీ & రిఫైనరీ హబ్ (25 వేల ఎకరాలకు పైగా) వంటి ఉదాహరణలు మనకు స్పష్టంగా చూపిస్తున్నాయన్నారు. భవిష్యత్తును నిర్మించడానికి భవిష్యత్తుకు సరిపడా స్థలం అవసరం కనుక అమరావతి భూముల కోసం కాదు, లక్షల ఉద్యోగాలు, వేల పెట్టుబడులు, తరాల అభివృద్ధి కోసం రూపొందించిన రాజధాని ప్రణాళికని తేల్చిచెప్పారు. అదే విధంగా పిపిపి విధానం పై కూడా ప్రతిపక్షం తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తోందని, "ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుకు అప్పగిస్తున్నారు" అని అంటున్నారు కానీ వాస్తవం ఏమిటంటే, పీపీపీ అంటే అమ్మడం కాదు ప్రజలకు సేవలను వేగంగా అందించడం. గుజరాత్‌లో పీపీపీ ద్వారా మెడికల్ సీట్లు మూడు రెట్లు పెరిగాయని గుర్తు చేసారు. కర్ణాటకలో ప్రభుత్వ ఆసుపత్రులపై భారం తగ్గింది. బ్రిటన్‌లోని ఎన్ హెచ్ ఎస్ కూడా ఈ మోడల్ ద్వారా వేగంగా మౌలిక వసతులు అభివృద్ధి చేసిందన్నారు. ప్రజలకు వైద్యం ఇప్పుడే కావాలి, పదేళ్ల తర్వాత కాదని ఇదే మన విధానానికి కేంద్రబిందువుగా వివరించారు. ప్రతిపక్షం చేసే ప్రతి ఆరోపణకు మన దగ్గర ఒక బలమైన ఆధార పాయింట్ ఉండాలని ఒక నిర్ణయం తీసుకున్నామంటే, దానికి ఒక ప్రపంచ ఉదాహరణ, ఒక దేశీయ విజయం, ఒక స్థానిక లాభాన్ని ముందే సిద్ధం చేసుకోవాలన్నారు. ఇది లేకపోతే మన మాటలు బలహీనంగా కనిపిస్తాయి. పరిశోధన మన ఆయుధమని వాస్తవాలు మన రక్షణ కవచంగా పేర్కొన్నారు. మన కమ్యూనికేషన్ శైలి ఎప్పుడూ సానుకూలంగా ఉండాలని, ప్రజల పక్షాన ఉన్నామని, పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని, చెప్పిన మాటను అమలు చేస్తున్నామని ప్రతి వాక్యంలో ప్రతిబింబించేలా మాట్లాడాలని సూచించారు. ప్రతికూల వార్తలు వచ్చినప్పుడు వాదించకూడదని, ఒక వాక్యంలో నిజాన్ని చెప్పటంతోపాటు దానికి ఆధారాలు చూపించటంతో పాటు దానిపై మనం తీసుకుంటున్న చర్యలను వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనను గాడిలో పెట్టడంతో పాటు, ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు కొన్ని లక్షల మంది ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు గుర్తు చేశారు. అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని వీటన్నిటినీ మీడియా ద్వారా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. నాయకులు కార్యకర్తలు రోజులో కొంత సమయాన్ని పార్టీ కోసం కేటాయించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు యువ నేత లోకేష్ పడుతున్న కష్టాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి 2029లో ప్రతిపక్ష పార్టీని సింగిల్ డిజిట్ కే పరిమితం చేసే దిశగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు యార్లగడ్డ పిలుపునిచ్చారు. ముందుగా ఎన్.టీ.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

(మొదటిపేజీ తరువాయి)



పథకాల పనుల ప్రగతి పై మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యే శ్రద్ధ తీసుకోవాలని తాగునీటిని సరఫరా పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేసి పరిశుభ్రమైన నీటిని మాత్రమే సరఫరా చేయాలని క్లోరినేషన్ క్లీనింగ్ బైలాజికల్ టెస్టులను సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, మెడికల్ అండ్ హెల్త్, భూగర్భజల శాఖ, విద్యా, మహిళ శిశు సంక్షేమ తదితర శాఖాల అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తాగునీటికి సంబంధించి ఎప్పటికప్పుడు ఓవర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్ చేయడం క్లోరినేషన్ కలిపిన మాత్రమే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతి నెల బైలాజికల్ టెస్టులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు పంచాయతీలలో తాగునీటి టెస్టులకు సంబంధించిన తేది నివేదిక వివరాలను పొందుపరుస్తూ తప్పనిసరిగా డిస్ప్లే బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సరఫరా చేసేందుకు జలజీవన్ మీషన్ పథకం ద్వారా 534 పనులను మంజూరు కాగా వీటిలో 433 పనులు పూర్తి చేయడం జరిగిందని మరో 101 పనులు పూర్తి చేయవలసి ఉందని వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించే గుత్తేదారులు అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తాగునీటి సరఫరాలో సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓఓ అండ్ ఎం) పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని అవసరమైన చోట్ల మరమ్మతులు చేయడం, పైపులైన్ల లీకేజీలు వంటివి లేకుండా చూడటం, పంపు హౌస్, మోటార్లు సక్రమంగా పనిచేసేలా చూడటం వంటివాటిపై క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో కె. కన్నమనాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ సిహెచ్ తిరుమల కుమార్, ఐసిడిసి పిడి షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా వ్యవసాయ అధికారిణి డిఎంఎఫ్ విజయ కుమారి, డిఇవో చంద్రకళ, డిఎం & హెచ్ ఓ, డా. ఎం. సుహాసిని, డిపివో లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి





**కొండపల్లి మేజర్ న్యూస్ :** నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అతి సమీపంలో ఉన్న కొండపల్లి, ఇబ్రహీంపట్నం ఏరియాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేసున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడులో అటవీశాఖ నగరవనాన్ని, పురావస్తు శాఖ పరిధిలోని కొండపల్లి ఖిల్లాను, ఇబ్రహీంపట్నంలో కృష్ణా గోదావరి నదుల కలయిక అయిన పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, పర్యాటక, అటవీ, పురావస్తు శాఖల అధికారులతో కలసి మంగళవారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు, ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొండపల్లి ఖిల్లా అభివృద్ధి కోసం రూ.100 కోట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం ఆ నిధులను పట్టించుకోకుండా కోటను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలోనే అత్యంత పురాతనమైన, విశాలమైన కోట కొండపల్లి ఖిల్లా అని, దీనికి పూర్వ వైభవం తేవడం ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బైపాస్ వరకు, అమరావతిని కలిపే ఐకానిక్ వంతెన అందుబాటులోకి వస్తే, రాజధాని నుంచి పర్యాటకుల తాకిడి



విపరీతంగా పెరుగుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ విశ్లేషించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మూలపాడు సమీపంలోని 300 హెక్టార్ల అటవీ భూమిలో జూ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. కృష్ణ, గోదావరి నదులు సంగమించే ఇబ్రహీంపట్నంలోని ఫెర్రి ఎగువ ప్రాంతమైన 'పవిత్ర సంగమం'ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గత కృష్ణా పుష్కరాలను పురస్కరించుకుని ఇక్కడ రివర్ ఫ్రంట్ ఘాట్లను నిర్మించారన్నారు. అప్పట్లో ఇక్కడ కృష్ణా హారతులు చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పర్యాటకులు వచ్చేవారన్నారు. పర్యాటకుల కోసం బోటింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి విధ్వంసంతో పాటే పవిత్ర సంగమాన్ని కూడా నిర్వీర్యం చేశారన్నారు. దీనికి కూడా పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి కోటపై హైదరాబాద్ గోల్కొండ తరహాలో లేజర్ షో 3డి ప్రొజెక్షన్ మ్యాపింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం వద్ద గతంలో నిలిపివేసిన కృష్ణా హారతిని పునరుద్ధరిస్తామని, బోటింగ్ పాయింట్‌ను ఆధునీకరిస్తామని చెప్పారు. ఈ ప్రాంతాల అభివృద్ధిని 'విజన్ 2047' డాక్యుమెంట్‌లో చేర్చామని, దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. కొండపల్లి ఖిల్లాపై ఉన్న కోటలో చారిత్రక విశేషాలు మాత్రం ఇప్పటికీ పదిలంగా ఉన్నాయన్నారు. అలనాటి ప్రాభవం కళ్లముందు కదలాడుతూనే ఉందన్నారు. తెలుగునాట పేరొందిన చారిత్రక పర్యాటక ప్రాంతాల్లో కొండపల్లి కోట ముందువరుసలో ఉంటుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో కొండపల్లి ఖిల్లా పూర్తిగా శిథిలావస్థకు చేరగా కూటమి ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి పైగా శ్రమించి కొండపల్లి కోటకు మరమ్మతులు చేసి మళ్లీ ప్రాణం పోశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ నూతలపాటి బాల కోటేశ్వరరావు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అక్కల గాంధీ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రావాసులతో పాటు ప్రభుత్వాధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక మైలురాయి.. నారా లోకేష్ యువగళం



### యువగళం పాదయాత్ర తోనే రాక్షస పాలన నుంచి విముక్తి లభించింది

### ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడి

### ఫెర్రీ ఘాట్ వద్ద హోరెత్తిన టీడీపీ సంబరాలు

### కేక్ కట్ చేసిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే వసంత

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకు నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర నాంది పలికింది...ఆ పాదయాత్ర ద్వారానే రాష్ట్రంలో రాక్షస పాలన నుంచి విముక్తి లభించిందని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభమై మూడు వసంతాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం ఫెర్రీ ఘాట్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. పవిత్ర సంగమం పరిశీలనకు వచ్చిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆ వేడుకల్లో పాల్గొని భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. "జై లోకేష్.. జై జై లోకేష్" అంటూ నినాదాలతో ఫెర్రీ ఘాట్ పరిసరాలు మారుమోగాయి. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, 2023 జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర, రాష్ట్రంలోని యువత, రైతులు, మహిళల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఒక వేదికగా నిలిచిందని కొనియాడారు. మొత్తం 3,132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో లోకేష్ ప్రజల కష్టాలను స్వయంగా చూశారని గుర్తుచేశారు. ఈ పాదయాత్ర ఇచ్చిన ధైర్యంతోనే గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించిందని, నేడు లోకేష్ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అరాచకాలను ఎండగడుతూ, ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని లోకేష్ సాగించిన ఈ యాత్ర తెలుగుదేశం పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ నూతలపాటి బాల కోటేశ్వరరావు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అక్కల గాంధీ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రావాసులతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంతో దూసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం

**మైలవరం, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో దూసుకెళ్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం మండలంలోని కీర్తిరాయునిగూడెం గ్రామంలో రూ.25 లక్షలతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. యువగళం పాదయాత్ర మూడేళ్ళు పూర్తి అయిన సందర్భంగా మైలవరం మండలంలోని కీర్తిరాయునిగూడెంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కేకు కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆదిశగా సీఎం చంద్రబాబు కష్టపడుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా సమాజంలోని పేదరిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు పనిచేసి మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పల్లెపండుగ 2.0తో గ్రామాల్లో విస్తృతస్థాయిలో మౌలిక వసతులు



కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు, దార్శనికులు సీఎం చంద్రబాబు సారథ్యం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ కృషితో నవ్యాంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఎడిఎ ని సన్మానించి యూత్ ఫోర్స్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు ప్రశంసా పత్రం పొందిన విద్యుత్ శాఖ ఎడిఎ నడకుదిటి సుబ్రహ్మణ్యంను అగ్నికుల క్షత్రియ యూత్ ఫోర్స్ ఘనంగా సత్కరించారు. మంగళవారం స్థానిక విద్యుత్ శాఖ ఆఫీసులో అగ్నివన్నికుల క్షత్రియ యూత్ ఫోర్స్ జాతీయ అధ్యక్షులు కొప్పనాతి నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం మరిన్ని అవార్డులు సాధించడమే కాక ఉద్యోగంలో పదోన్నతులు పదోన్నతలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియు యూత్ ఫోర్స్ నాయకులు లంకే యుగంధర్, వడుగు నాగార్జున, చిలకలపూడి ఆంజనేయులు, రాహుల్, నడకుదీటి దావీదు, చిలకలపూడి నరసింహరావు, సైకం శ్రీనివాసరావు కొక్కిలిగడ్డ నాంచారయ్య, సైకం బాబురావు, నడకుదిటి విజయ్, వల్లభనేని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు మూడేళ్లు..



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రాన్ని మలుపు తిప్పి, కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన యువనేత, రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర ప్రారంభమై నేటికి మూడు ఏళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్థానిక లంకమ్మ అమ్మవారి ఆలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించిన నేతలు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల గొంతుకగా 2023 జనవరి 27న కుప్పం గడ్డపై ప్రారంభమైన ఈ పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు అధికార గర్వంతో విర్రవీగిన నాటి పాలకుల అరాచకాలను, వ్యవస్థల విధ్వంసాన్ని నారా లోకేష్ స్వయంగా చూసి యువతలో కోల్పోయిన ఆశలను తిరిగి చిగురింపజేస్తూ, సామాన్యుడి కష్టాన్ని తన కష్టంగా భావించి సాగిన ఈ ప్రయాణం గాజువాకలోని అగనంపూడి వద్ద విజయవంతంగా ముగిసిందన్నారు. ఈ పాదయాత్ర ద్వారా లక్షలాది మందికి ధైర్యాన్ని ఇచ్చి, వైకాపా విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం పునాది వేశారని నాయకులు లోకేష్ అని కొనియాడారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు లంకమ్మ అమ్మవారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న లోకేష్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు మండలి రామమోహనరావు, విశ్వనాథపల్లి పాప,బండే రాఘవ,బండే కనకదుర్గ,ఘంటసాల రామమోహనరావు,దాసినేని శ్రీనివాసరావు,దాసినేని సాంబయ్య,మెగవత్తు గోపి,చెన్ను గాంధీ,బచ్చు రమణ,మేరుగు సోమిరెడ్డి,మాదివాడ రత్నారావు,చెన్ను బాబూరావు,కంచర్ల ఆనంద్,కొండవీటి గోవింద్,నాగిడి రాంబాబు,షేక్ బాబావలి,మేరుగు రంగనాథ్,నలుకుర్తి రాము,అవనిగడ్డ రమేష్,గాలం శ్రీను,బట్టు నరసింహారావు,మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రిటైల్ శిక్షణ పొందేందుకు పెరుగుతున్న ఆసక్తి

**విజయవాడ మేజర్ న్యూస్ :** యువ భారతీయులు ప్రపంచ కార్పొరేట్ ఉద్యోగాలు, కొత్త కొత్త కార్యాలయ హోదాలను వెంబడించే కాలంలో, భారతదేశ రిటైల్ షాప్‌ఫ్లోర్‌లలో ఆశ్చర్యకరమైన కెరీర్ ఎంపిక మలుపు నిశ్శబ్దంగా చోటు చేసుకుంటోంది. విదేశీ అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు కూడా తాము చేయబోయే ఉద్యోగానికి సిద్ధంగా ఉండటానికి ఫ్రంట్‌లైన్ రిటైల్ శిక్షణను ఎంచుకుంటున్నారు. ఈ మార్పు శామ్‌సంగ్ దోస్త్ సేల్స్ ప్రోగ్రామ్‌లో కనిపిస్తుంది. ఇది యువ నిపుణులు మొదటి నుండి వ్యాపారాన్ని నేర్చుకోవడానికి ఒక నిర్మాణాత్మక మార్గంగా క్రమంగా అభివృద్ధి చెందింది. 2026 బృందం ఆ మార్పును స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. అంతర్జాతీయ విద్యను పొందిన గ్రాడ్యుయేట్‌లతో సహా విభిన్న విద్యా నేపథ్యాల నుండి వచ్చి పాల్గొనేవారు, దీర్ఘకాలిక కెరీర్‌లకు పునాదిగా ఆచరణాత్మక రిటైల్ అనుభవాన్ని ఎంచుకుంటారు. దోస్త్ అంటే సరళంగా చెప్పాలంటే, ఇది ఒక నిర్మాణాత్మక రిటైల్ నైపుణ్య కార్యక్రమం. ఇది తరగతి గది అభ్యాసం, ఆన్-గ్రౌండ్ స్టోర్ ఎక్స్‌పోజర్ మిశ్రమం ద్వారా యువతకు వ్యవస్థీకృత అమ్మకాల పాత్రలకు శిక్షణ ఇస్తుంది. ఇందులో పాల్గొనేవారు కస్టమర్ నిర్వహణ, ఉత్పత్తి అవగాహన, కమ్యూనికేషన్, రిటైల్ కార్యకలాపాల ప్రాథమికాలను నేర్చుకుంటారు.

## దరఖాస్తుల ఆహ్వానం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కృష్ణారావు పాలెం గురుకుల పాఠశాల కళాశాలలో 2026, 27 విద్యా సంవత్సరానికి ఈనెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే సిద్దయ్య పేర్కొన్నారు. ఐదో తరగతి సీట్ల ప్రవేశం కొరకు అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కృష్ణారావు పాలెంలో ఆరు నుండి పదవ తరగతి వరకు అర్హులైన బాలురు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘంటసాల ఎస్సైని కలిసిన జనసేన నేతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల ఎస్ఐగా భాధ్యతలు స్వీకరించిన వేమన చందనను శ్రీకాకుళం కు చెందిన జిల్లా సీనియర్ జనసేన నాయకులు, రాష్ట్ర కాపునాడు కార్యదర్శి కొండవీటి కృష్ణమూర్తి కూటమి నేతలు బాబురావు, పసి, రంగయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాను ఇచ్చి పూల మొక్కను అందించారు.

## నేటి నుంచీ శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవాలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్టీఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో స్వామివారి 48వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు బుధవారం నుంచీ జరుగనున్నాయి. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు కళ్యాణోత్సవాలు జరుగనుండగా, తొలిరోజు బుధవారం ఉదయం మూలవిరాట్కు అభిషేకాలు, కలశ ప్రతిష్ట-అఖండ జ్యోతి, మధ్యాహ్నం స్వామివారి కళ్యాణం, అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, జనవరి 27, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 11కేవీ చిక్కవరం ఫీడర్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. బుధవారం ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు చిక్కవరం, కండ్రిక, కొత్తగూడెం, బీబీ గూడెం. వ్యవసాయ కరెంటు ఉండని ప్రాంతాలు పురుషోత్తపట్నం, గోపవరపుగూడెం కట్టుబడిపాలెం, ముదిరాజుపాలెం, కొండపావులూరు, గొల్లనపల్లి గ్రామాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదా రులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు. వ్యవసాయ కరెంటు ఉదయం 5 గంటల నుంచి 08::00 వరకు తదుపరి 12:00 నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు ఉంటుంది గమనించగలరు.

# కూలిపోయే స్థితిలో ఉన్న కరెంటు స్తంభాలు

గుర్రపు డెక్కతో చెరువులుగా మారిన పంట పొలాలు
ఏ మాత్రం పట్టించుకోని విద్యుత్ శాఖ, గొల్లపూడి
ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు






**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలోనే పంట కాలువలో గుర్రపుడెక్క అత్యంత భయంకరంగా పెరగటంతో గ్రామంలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలోని ప్రజలు పంట పొలాల్లో దాళవ వేయటానికి నిరుపెట్టే క్రమంలో పంట బోధికాలువలు, బోర్లు ద్వారా,నీటిని పంపిస్తుంటారు. ఈ క్రమంలో గుర్రపు డెక్క కాలువలో భయంకరంగా పెరగటంతో పాములు, తేళ్ళు, కొండచిలువలు వస్తున్నాయని,పొలంలో పనులకు వెళ్ళే రైతులు భయపడుతున్నారు. కాలో కింద ఉన్న పంట పొలాల రైతులు సారవకి, దాళవ వరి పంటలకు కొంత డబ్బులు వసూలు చేసే అధికారికి ఇచ్చినా కూడా ప్రయోజనం లేదని రైతులు బోరున విలపిస్తున్నారు. దయచేసి గొల్లపూడి ఐడిసి అధికారులు చొరవతీసుకొని గుర్రపు డెక్కను తొలగించే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.అలాగే పాములుకాలువ దగ్గర నుండి నున్న వరకు పంట కాలువ కట్టపై కరెంట్ స్తంభాలు కూలిపోయే విధంగా ఉన్నాయి. గడిచిన సంవత్సరంలో కొన్ని పాడిరైతుల గేదలు కరెంట్ షాక్ కొట్టి చనిపోయాయి అని రైతులు చెబుతున్నారు. దయచేసి పంట పొలాల్లో నీరు పెట్టుకునే రైతులకు ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా గుర్రపు డెక్కను తొలగించి అలాగే కరెంట్ స్తంభాలు ప్రమాద స్థితిలో ఉన్న వాటిని వెంటనే విద్యుత్ శాఖ అధికారులను అప్ర మతం చేసి పరిష్కారం చూపించాల్సిందిగా గ్రామ రైతులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## మినుము పంట యాజమాన్య పద్ధతులపై శిక్షణ

**గుడ్లవల్లేరు జనవరి 27 మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారు వ్యవసాయ శాఖతో కలిపి గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామ రైతు సేవ కేంద్రం ప్రాంగణంలో మినుము పంటల సాగులో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి మాట్లాడుతూ మినుము సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని, రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని, డ్రోన్ ఆవశ్యకతను తెలియచేశారు. ప్రస్తుత మినుము సాగులో యాజమాన్య పద్ధతులను, వైరస్ తెగుళ్ళ సమగ్ర యాజమాన్యం, కాండం గజ్జి యాజమాన్యం తదుపరి అంశాలపైన, చేపట్టాల్సిన మెళకువలను గూర్చి రైతులకు తెలియ చేశారు. అంతేకాకుండా ఈ శిక్షణలో భాగంగా విస్తరణ శాస్త్రవేత్త డా. నవీన్ ప్రస్తుత మినుములో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిశోధన విస్తరణ, ఆచరణ అంతర్యాలను చర్చ గోష్ట్ ద్వారా నమోదు చేసుకున్నారు. తదుపరి శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులతో కలిసి గ్రామంలోని రెండు మూడు చోట్ల మినుము పంటలను క్షేత్ర సందర్శన చేపట్టారు. ప్రస్తుతం కాండం గజ్జి తెగులు ఉధృతికి మెటల్ ఆక్సిల్ +మాన్కోజెబ్ 400గ్రాముల ఒక ఎకరానికి నేల తడిచేలా పిచికారి చేయాలని చెప్పి సూచించారు. అంతేకాకుండా మొక్క ఎదుగుదల లేకుండా ఉన్నట్లయితే మల్టీకే లేదా 19-19-19 ఒక కేజీ ఒక ఎకరానికి పిచికారి చేయాలని చెప్పి తెలిపారు తొలి దశలో పురుగుల ఉధృతి నివారణకు వేప నూనె 5 మీ.లీ. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పి సూచించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె సమన్వయకర్త డా. డి సుధారాణి విస్తరణ శాస్త్రవేత్త డా. నవీన్ మండల వ్యవసాయ అధికారి గుడ్లవల్లేరు ఎం సునీల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## హార్ట్ సర్జరీ నిమిత్తం పి4 ద్వారా మెయిల్ సహాయం



**గుడ్లవల్లేరు జనవరి 27 మేజర్ న్యూస్ :** వడ్లమన్నాడు గ్రామ పంచాయతి పరిధిలో గల పరిసిపోగు మార్క్ ఓపెన్ హార్ట్ సర్జరీ చేపించుకోవడానికి పి4 కార్యక్రమం లో భాగంగా వారు మెయిల్ సంస్థను సహాయం కోరగా వారికి ఆ సంస్థ వారు 50,000/ రూపాయలు వారి తరుపున సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్లమన్నాడు పంచాయతీ కార్యదర్శి బి వి రమణ, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రాజా, మెయిల్ సంస్థ తరుపున శివ, అప్మాస్ తరపున చింతయ్య, గంగాధర్, సచివాలయం తరపున వెల్ఫేర్ అసిస్టెంట్, బంగారు మిత్ర పాల్గొన్నారు.

# జెడ్పీహెచ్‌లో ఫేర్ వెల్ పార్టీ



చంద్రర్లపాడు, మేజర్ న్యూస్ : మండలంలోని చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా ఫేర్ వెల్ పార్టీ జరిగింది. ఇందులో భాగంగా



విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యాక్రమాలు లో ఉత్సాహంగా పాల్గొన్నారు.. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు మాట్లాడుతూ




ఈ వంద రోజులు ప్రణాళిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని.. దీనికి అనుసరిస్తూ ఒత్తిడి ని అధిక మిస్తూ మంచి పోషకాహారం తింటూ.. కష్ట పడి చదివితే భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చు అని చెప్పారు.. ఇందులో భాగంగా పలు నృత్య ప్రదర్శనలు చేసారు.. ఉపాధ్యాయులు పలు విధాలుగా కెరీర్ గైడెన్స్ చేసారు. ఈ కార్యక్రమం లో వెంకట్.. సుధారాణి, సురేష్.. కిరణ్.. రాజేశ్వరి, జానిమియా, రహినా.. ప్రవీణ్.. లావణ్య, హేమ, సత్యనారాయణ, నాగేశ్వరావు.. నూకరాజు, వాణి, వినయ్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 137 సంవత్సరాలు చరిత్ర కలిగిన మచిలీపట్నం ప్రభుత్వ లేడీ యాంప్తుల్ బాలిక ఉన్నత పాఠశాల 137వ వార్షికోత్సవం మంగళవారం మచిలీపట్నంలో ఘనంగా నిర్వహించారు. అప్పటి గవర్నర్ రాబర్ట్ సన్ భార్య యాంప్తుల్ పేరుతో ప్రారంభించబడిన పాఠశాల ప్రభుత్వ లేడీ యాంప్తుల్ పాఠశాలగా అంచలంచలుగా ఎదిగి కృష్ణా జిల్లాలో అతి పురాతనమైన ఏకైక పాఠశాలగా విద్యా రికార్డులు ఎక్కిందని కళాశాల ప్రధానోపాధ్యాయురాలు కొడాలి శ్రీరామ తెలియజేశారు. పాఠశాల వార్షిక నివేదిక చదువుతూ తమ పాఠశాలలో పిల్లలు చదువులలోనూ క్రీడలలోనూ జిల్లా స్థాయిలోనూ రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో అవార్డులు పొందారని తెలియజేశారు. ప్రభుత్వ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అనేక బహుమతులు గెలుచుకున్నారని ప్రధానోపాధ్యాయులు శ్రీరామ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్టు ఒక మహిళా విద్యావంతురాలు అయితే ఆ ఇల్లు విశ్వవిద్యాలయం అవుతుందని అన్నారు. నేటి ప్రభుత్వం విద్య కోసం కోట్లది రూపాయలు వెచ్చించి కార్పొరేట్ స్కూలుకు దీటుగా అనేక సదుపాయాలు అందిస్తుందని తెలియజేశారు. బాలికలు మారుతున్న కాలానుగుణంగా ఉండాలని చదువుపై దృష్టి కేంద్రీకరించి ఉన్నతంగా ఎదగాలని బాలాజీ అన్నారు. భారతదేశ రాష్ట్రపతి పదవి నుండి అన్ని రంగాలలో మహిళలు అగ్రస్థానంలో ఉన్నారని, అకుంఠిత దీక్షతో చదివి ఉన్నతంగా ఎదగాలని బాలాజీ అన్నారు. విద్యార్థి దశలో పిల్లలు టీవీలకు సెల్ ఫోన్ కి దూరంగా ఉండాలని అవసరమైతే తల్లిదండ్రులు కూడా సెల్ఫోన్ వినియోగం తగ్గించాలని బాలాజీ అన్నారు.కృష్ణాజిల్లా విశ్రాంత ఉప విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ లేడీ యాంప్తుల్ స్కూలుతో తనకు 22 సంవత్సరాల అనుబంధం ఉందని ఎంతో క్రమశిక్షణతో కూడిన పాఠశాలగా లేడీ



యాంప్తుల్ విద్యారంగంలో తన పేరు నమోదు చేసుకున్నదని అన్నారు. ప్రతి విద్యార్థిని క్రమశిక్షణ సమయపాలన అధ్యాపకుల సూచనతో జీవితంలో ఎదగాలని అన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. లేడి యాంప్తుల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మీ మాట్లాడుతూ ఈ స్కూల్లో చదవటం ఒక అదృష్టమని ప్రతి విద్యార్థి పదవ తరగతి తర్వాత తమ దిశ నిర్దేశం చేసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు డిపో మేనేజర్ శివరామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్, సంగీత అధ్యాపకులు పోపూరి శ్యామసుందర్ హిందీ ఉపాధ్యాయులు కే సోమశేఖర్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ తరఫున లంకిశెట్టిని విజయలక్ష్మిని సన్మానించారు. ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల కోసం తయారుచేసిన "స్ఫూర్తి" అనే స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. స్కూల్లో నిర్వహించిన క్రీడల్లో, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు ఆలపించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న చొప్పరపు, ఉప్పులూరి




**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** తమ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకున్న ఇరువురు నాయకులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ నుండి ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. మండల పరిధిలోని ఈ యాకమూరు గ్రామానికి చెందిన చొప్పరపు నాగ సుబ్రహ్మణ్యం తన సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలలో ఆదరణను పెంపొందించుకున్నారు. తన నీతి, నిజాయితీలతో ప్రజల మనసులలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఈయనకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవా అవార్డును జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అందజేశారు. అలాగే మండల పరిధిలోని రొయ్యూరు గ్రామానికి చెందిన ఉప్పులూరి గోపాలకృష్ణ తన సేవా కార్యక్రమాలతో ఎందరినో ఆదుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఆయన పి-4 పథకం ద్వారా పలు కుటుంబాలకు సహకారాన్ని అందించారు. అంతేకాక ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన భౌతిక అభివృద్ధికి కూడా ఆర్థిక సహకారాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సేవా కార్యక్రమాలను గుర్తించిన జిల్లా యంత్రాంగం ఆయనకు ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ చేతుల మీదుగా గోపాలకృష్ణ ఈ అవార్డును అందుకున్నారు. మండల పరిధిలోని ఇరువురు నాయకులు సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా ఉత్తమ సేవా అవార్డులను అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఇదే మండలానికి చెందిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, రొయ్యూరు పిఏసిఎస్ అధ్యక్షులు లుక్కా రేణుకారావు తదితర నాయకులతోపాటు పలువురు కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు వారికి అభినందనలు తెలిపారు.

### తారకరామా ఎత్తిపోతల పథకం మెయింటినెన్స్,నిర్వహణకు

# తక్షణమే రూ.5 కోట్లు కేటాయించాలి

**- 2026 -2027 సంవత్సరం ఖరీఫ్ కు పూర్తిగా నీరు అందించాలి - ఫిబ్రవరి 2 కలెక్టరుకు వినతి**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కవులూరు గ్రామంలో వేలాది ఎకరాలకు సాగు నీరు అందించి పంటలు పండించడానికి ఏర్పాటు చేసిన తారకరామా ఎత్తిపోతల పథకం గత 10సంవత్సరాల నుంచి ఇప్పటివరకు ఎటువంటి మరమ్మతులు నోచుకోలేదని, రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ పథకం మరమత్తులకు, మెయింటినెన్స్ కు నిధులు లేవని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం, ప్రస్తుతం ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని రైతు నేతలు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాపంచలు జమ్మలయ్య ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, విజయవాడ రూరల్ మండలాల్లో పలు గ్రామాల్లో పంటలకు నీరు అందించడానికి తారకరామా ఎత్తిపోతల పథకం లోని మోటార్లు, మెయింటెనెన్స్ కోసం కేవలం రూ.5 కోట్లు ఖర్చు పెడితే 13500 ఎకరాల్లో ప్రతి ఏడాది రెండు పంటలు పండించుకోవచ్చుని ఈ పథకం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడమే ముఖ్య కారణమని రైతు నేతలు మండి పడ్డారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జి. కొండూరు మండలం, కవులూరు గ్రామంలో రైతునాయకులు చెరుకూరి శ్రీనివాసరావు ఇంటి దగ్గర తారకరామ ఎత్తిపోతల పథకం యొక్క ఆయకట్టు రైతులతో కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు బుడ్డిరమేష్ అధ్యక్షతన సదస్సు జరిగింది. సంవత్సరాల తరబడి ఎడమ,కుడి కాలవలలో పార మట్టి కూడా తీయక పోవడం వల్ల పూడిక పేరుకుపోయిందని,ఇరిగేషన్ పథకాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనని రైతుసంఘ నేతలు ప్రభుత్వం విధానాలను తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మాట్లాడుతూ ఎడమ,కుడి కాలువలపై ఏడు లిఫ్టు ఉన్నాయని ఈ లిఫ్టులలో ఉన్న మోటార్లు ఏవి సక్రమంగా పనిచేయకపోవడం వల్ల పంట పొలాలకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరం లేని వాటికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని, సంవత్సరానికి రెండు పంటలు పండించుకునే అవకాశం ఉన్న తారకరామా ఎత్తి పోతల పథకానికి రూ. 5 కోట్లు కూడా కేటాయించకపోవడంసిగ్గుచేటున్నారు. పోలవరం-బనకచర్ల, పోలవరం- మల్లయ్య సాగర్ల పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడతానికి ముందుకు వస్తున్న కూటమి ప్రభుత్వం కొద్ది మొత్తం కూడా తారకరామ ఎత్తిపోతల పథకాన్ని కేటాయించకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. తారకరామా ఎత్తిపోతల పథకం విస్తరణకు నిర్వహణకు నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని,మెయింటెనెన్స్ ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రైవేట్ వారికి అప్పగించరాదని పి.జమలయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యలమందారావు మాట్లాడుతూ ఎడమ కాలవ ప్రారంభం నుండి ముగింపు వరకు మధ్యలో గల గుర్రాల వాగు, తమ్ముడ్రు వాగు, తాడేపల్లి వాగుల నీరు వెళ్లడానికి ఏర్పాటు చేసిన తూములల్లో పేరుకుపోయిన పూడికను వెంటనే తీయాలని, నీరు సునాయాసంగా బయటకు వెళ్లే విధంగా ఏర్పాటులు చేయాలని డిమాండ్ చేశారు. కాల్వల మొత్తం లైనింగ్ చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు బుడ్డి రమేష్ మాట్లాడుతూ పంట పొలాలకు అందవలసిన నీటిని అక్రమంగా సిమెంట్ బ్రిక్స్ కంపెనీ వారు, ఇటుక బట్టీలు వారు చేపల చెరువులు, రొయ్యల చెరువుల వారు వాడుకోకుండా నిరోధించడానికి చర్యలు చేపట్టాలని కోరారు.ఎడమ కాలవ పైనుంచి వచ్చే పరిశ్రమల మురుగు నీరు వల్ల పంట పొలాలు దెబ్బతింటున్నాయని మురుగునీరు రాకోకుండా నిరోధించాలని డిమాండ్ చేశారు. రైతు నాయకులు చేరుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎడమ కాలువ ముగింపు నుండి తాడేపల్లి గండి చెరువు వరకు అక్కడ నుండి పాముల కాలవ వరకు నీరు వెళ్లేందుకు ప్రత్యేక కాలువ త్రవ్వాలని లేదా పైపుల ద్వారా నైనా నీటిని వెళ్లేందుకు నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎడమ కాలువ సమస్యలపై నిర్దిష్ట అధ్యయనం చేసి నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కోరారు. కౌలురైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెయ్యల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుడి, ఎడమ కాలవలో ఉన్న తూడికాడ, కిక్కస, గుర్రపు డెక్క పిచ్చి చెట్లు తొలగించి ఏడాది పొడవునా రెండు పంటలు పండించుకోవడానికి నీరు అందించాలని కోరారు. తారకరామా ఎత్తిపోతల పథకం సమస్యలు వాటి పరిష్కారానికి పి.జమలయ్య వ్రాసిన బుక్లెట్ ను ఈ సందర్భంగా రైతు నేతలు ఆవిష్కరించారు. తారకరామా ఎత్తిపోతల పథకం యొక్క లిఫ్టులలోని మోటార్ల మరమ్మతులు, నిర్వహణకు, విస్తరణకు నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 2వ తేదీన విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయకట్టు రైతులతో సామూహికంగా కలెక్టర్ని కలిసి వినతి పత్రం అందజేయాలని ఈ సదస్సు ఎకగ్రీవంగా తీర్మానం చేసింది.తారకరామా ఎత్తిపోతల పథకం సమస్యల పరిష్కారానికి 17 మందితో పోరాట కమిటీని ఈ సదస్సు ఎన్నుకుంది. ఈ కమిటీకి కన్వీనర్ గా భోగినేని మురళీకృష్ణ, కన్వీనర్ గా,చెరుకూరి శ్రీనివాసరావు ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా దేవినేని రమేష్, చెరుకూరి కుటుంబరావు, ఈలప్రోలు వాసు, సమ్మెట శ్రీహరి, ఇస్లావత్ బుడ్డియ్య,దనేకుల శ్రీను,దనేకుల వెంకటరావు, పజ్జూరు అంజయ్య, దుగ్యాల కొండారెడ్డి, జొన్నలగడ్డ సాంబయ్య,పెయ్యల భోగేశ్వరావు, పజ్జురు వెంకటరావు, పజ్జురు అనిల్ తదితరులతో కమిటీ ఏర్పడింది.

## ఉత్తమ సేవా పతకం అందుకున్న తహసీల్దార్ నవీన్



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం తహసీల్దార్ కె.నవీన్ కుమార్ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. మచిలీపట్నంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ చేతుల మీదుగా నవీన్ కుమార్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిభా పురస్కారం అందుకున్న ఎఇఓ సునీల్



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల వ్యవసాయ విస్తరణ అధికారి (ఎఇఒ) సోలే సునీల్ గవాస్కర్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. మచిలీపట్నంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. వ్యవసాయ రంగంలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడంలో ఆయన చేసిన కృషికి గాను ఈ గుర్తింపు లభించింది. సునీల్ గవాస్కర్‌కు జిల్లా స్థాయి అవార్డు రావడం పట్ల మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి మండలంలోని రైతు సేవా కేంద్రాల ఇన్చార్జులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సునీల్ గవాస్కర్ తన విధుల్లో ఎంతో నిబద్ధతతో పని చేస్తారని, ఆయనకు ఈ అవార్డు రావడం గర్వకారణమని కొనియాడారు. తోటి సిబ్బందికి ఆయన ఒక స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. రైతులు, తోటి ఉద్యోగులు, గ్రామ పెద్దలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కలెక్టర్ చేతుల మీదుగా టీ.శివరామ్ ప్రసాద్‌కు అవార్డు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పోలీస్ పేరెడ్ మైదానంలో కృష్ణాజిల్లా కలక్టర్ డీ కే బాలాజీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సివిల్ సప్లయి డీయం, టీ.శివరామ్ ప్రసాద్, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం సర్పంచ్ నానికి ప్రశంసాపత్రం



**గన్నవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన పి4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లనందుకుగాను ఉత్తమ గ్రామ పంచాయతీగా గన్న వరం గ్రామ పంచాయతీ నిలిచింది. 77వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా సోమవారం మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతులు మీదుగా గన్నవ రం సర్పంచ్ పాలడుగు రామవరప్రసాద్ (నాని)ప్రశంసా పత్రం అందుకున్నారు.

## విద్యార్థికి వీల్ చైర్ వితరణ



**జి కొండూరు మేజర్ న్యూస్:** మండలంలోని చెవుటూరు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పోతురాజు వాసు,కిరణ్ వారి తాతయ్య,అమ్మమ్మ వేములకొండ లక్ష్మీనారాయణ వెంకాయమ్మ ల జ్ఞాపకార్థం అదే పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న సంకటి సంపత్ కుమార్ అనే విద్యార్థికి రూ 7000 విలువ చేసేటువంటి వీల్ చైర్ను ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతిరోజు స్కూల్ కి రావాలని డ్రాప్ అవుట్ గా మిగలకూడదని ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారాన్ని అన్ని విధాల కొనియాడారు, పాఠశాల తరఫున ఆ ఇద్దరి ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు కూటమి ప్రభుత్వం కృషి

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, మంచి పాలన, సామాజిక సమానత్వం, ఆర్థిక స్వయం సమృద్ధి కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దడం, ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం, నాణ్యమైన సేవలు, స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే స్వర్ణాంధ్ర విజన్ కేంద్ర బిందువు అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండలంలోని రంగాపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (బాలికలు) పాఠశాలలలో ల్యాబ్ తరగతి గదులకు, రెడ్డిగూడెంలో రూ.25 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, రెడ్డిగూడెంలో ఎస్సీ ఏరియాలో రూ.60 లక్షలతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. రెడ్డిగూడెంలో రూ.20 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించారు. కూనపరాజుపర్వ గ్రామంలో రూ.15లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి, శ్రీరాంపురం గ్రామంలో రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలోని ప్రతిపల్లె సంపూర్ణ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. సాధ్యమైనంత వరకు నిధులను తెచ్చి ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తోందన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, దీపం 2.0, అన్నదాత సుఖీభవ, పేదలకు పింఛన్లు చెల్లింపుతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి భారీగా పెట్టుబడుల కోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇటీవలే దావోస్లో పర్యటించారన్నారు. దేశ, విదేశాల్లోని ప్రఖ్యాత పారిశ్రామిక సంస్థలను రాష్ట్రానికి రప్పించి యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా యువనేత, మంత్రి లోకేష్ పనిచేస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధికల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి లోకేష్ అవిశ్రాంత కృషి, పట్టుదల, సీఎం చంద్రబాబునాయుడు బ్రాండింగ్ కారణంగా 18 నెలల్లోనే రాష్ట్రంలో 23.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), జానాలపాటి వేణుగోపాల రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, శ్రీరాంపురం పిఎసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల కేసి బాబు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతపురం జడ్పీ హైస్కూల్లో వార్షికోత్సవ వేడుకలు

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనుమంతపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు జడ్పిటిసి సభ్యురాలు ఏనుగు వెంకటరమణ కుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు అలాగే విజేత పాటు ఆటలలో కూడా రాణించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొడమంచిలి మహేష్, మాజీ ఎంపిపి శొంఠి వెంకటేశ్వరరావు, తల్లి దండ్రుల కమిటీ చైర్మన్ రాజులపాటి శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఏడాది జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు అలాగే ఏడాది ఉత్తమ మార్పులు సాధించిన విద్యార్థుల



కు ప్యాడ్లు పిల్లలు బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆసక్తితో విద్యనభ్యసించాలి

## రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ కే మధుమూర్తి





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఆసక్తితో విద్యను అభ్యసించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కే. మధు మూర్తి పేర్కొన్నారు. చల్లపల్లి లోని శ్రీ విజయ అకాడమీ 45వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మధు మూర్తి మాట్లాడుతూ గూగుల్, ఇంటర్నెట్ సమాచారాన్ని మాత్రమే అందిస్తుందని, క్రమశిక్షణ మంచి అలవాట్లు నడవడిక తరగతి గది మాత్రమే నేర్పుతుందన్నారు. జీవితంలో వచ్చే ఒడిదుడుకులను ఓటమిని గెలుపునకు బాటలుగా వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మార్కులు అనే ఒక పరుగు పందెంలో నిత్యము పరిగెడుతున్నారని, ( జ్ఞాన సముపార్జన) మన జీవితం అనేక రంగులతో మిడతమైన ఒక అందమైన చిత్రం అని విద్య ద్వారా జ్ఞాన సముపార్జన ఒక రంగు అయితే కళలు, డాన్స్ డ్రామా, మ్యూజిక్ క్రీడలు స్వ అనుభవాలు ఆసక్తులు అనే రంగులు లేకపోతే ఆ చిత్రం అసంపూర్తిగా ఉంటుందన్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులు చక్కని ప్రదర్శనలు ఇవ్వటం అభినందించ దగ్గ విషయం అన్నారు. చదువుల ద్వారా జ్ఞాన సమపార్జన ఎంతో ఇష్టంగా, అసక్తి తో పొందటం ద్వారా మనస్సు ఆనందాన్ని పొందుందని అలా కాకుండా అయిష్టత, అనాసక్తితో విధ్యను అభ్యసిస్తే విద్యార్థులు మానసిక రుగ్మతలకు గురవుతారని పేర్కొన్నారు. విద్యార్థులు విలువలతో కూడిన జ్ఞానం,ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ ప్రభుత్వం స్వర్ణంధ్ర మిషన్ ధ్యేయంతో ఎన్నో అవకాశాలను మీ ముందుకు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుందన్నారు. గూగుల్, క్వాంటం వ్యాలీ వంటి ఎన్నో అద్భుతమైన ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌లో రాబోతున్నాయని ఈ ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 45 వార్షికోత్సవ సందర్భంగా చైర్మన్ గొర్రెపాటి రంగనాథ్ బాబు కుమార్తెలుగొర్రెపాటి పల్లవి, గొర్రెపాటి మాధవి లు కేక్ కట్ చేశారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాల్లో అద్భుతమైన ప్రదర్శనలిచ్చి ఆహుతుల అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ అకాడమి చైర్మన్ గొర్రెపాటి రంగనాథ బాబు, గొర్రెపాటి పల్లవి, గొర్రెపాటి మాధవి డెల్సిగ్నోర్, ఎన్ ఆర్ ఐ గొర్రె పాటి ఉదయభాస్కరరావు, కరస్పండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ ఘంటసాల పి ఏ సి ఎస్ చైర్ పర్సన్ పిఏసిఎస్ బండి పరాత్పరరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ సీనియర్ నాయకులు హనుమానుల సురేంద్ర బెనర్జీ, సిపిఎం నాయకులు యాద్దానపూడి మధు, ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు పాల్గొన్నారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య 18 వసంతాలు పూర్తి చేసుకొని 19 వసంతంలోకి అడుగుడుతున్న శుభపరిణామములో పత్రికా యాజమాన్యానికి పాత్రికేయులకు పాఠకులకు ఎమ్మెల్యే వసంత అభినందనలు తెలియజేశారు. ప్రజలకు ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారధిగా పని చేస్తున్న నేటి దినపత్రిక సూర్య మరింత ముందుకు సాగాలని తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జనసేన మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు గాంధీ, జి కొండూరు మండల తెదేపా అధ్యక్షులు వేములకొండ వెం కటేశ్వరరావు, మైలవరం మండల పార్టీ అధ్యక్షులు జోనీ బోయిన గోపాల స్వామి, మైలవరం నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు దొండపాడు రాము, ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవ లప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్, సీనియర్ రిపోర్టర్ మైలవరం ఇన్చార్జి బేతపూడి చిన్న నరసయ్య పాత్రికేయులు మంతెన శ్రీనివాసరావు మైక్ బాబురావు దుర్గా జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## జోగిని కలిసిన మండల వైసీపీ నాయకులు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** జైలు నుంచి విడుదలైన మాజీమంత్రి జోగి రమేష్ ను పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. జోగి నివాసం ఇబ్రహీంపట్నంలోని జోగి నివాసంలో నాయకులు ఆయనను కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జోగి రమేష్ తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేంతవరకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. జోగి రమేష్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శివ, కొణతం శివరామకృష్ణ, బొల్లా రాంబాబు, పరసా చిన్నబాబు, కొక్కిలిగడ్డ ఆనంద్, చవల అనుదీప్ వర్మ, మరీదు రాము, వీరంకి కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## ఎస్సై చందనను కలసిన కూటమి నేతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వేమన చందనను కూటమి నేతలు మంగళవారశీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సై చందనకు రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఘంటసాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆత్తలూరి గోపిచంద్, అచ్చెంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు, పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, గోగినేనివారి పాలెం టీడీపీ అధ్యక్షులు కుంపటి సుబ్బారావు, గ్రీన్ కో-కన్వీనర్ కుంపటి ప్రవీణ్, నీటి సంఘం అధ్యక్షులు మణి తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. జీళ్ళ శ్రీనివాస్, సుబ్రమణ్యం, శ్రీను, నేరుసు రాము, బి.నరసింహారావు, కొడాలి వంశీ, వీరరాఘవులు తదితరులు ఉన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999